GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

# గీతం ఇంజనీరింగ్ విద్యార్థులకు వ్యక్తిత్వవికాస తరగతులు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలు పోందిన విద్యార్థులకు నిపుణుల ఆధ్వర్యంలో శనివారం తేది: 30-06-2018న వ్యక్తిత్వ వికాసతరగతులు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రీన్‌వేలీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ ఉమారాజ్, ఇండియన్ మేరీ టైమ్ విశ్వవిద్యాలయం నేవల్ ఆర్కిటెక్చర్ విభాగం అధిపతి, గీతం పూర్వవిద్యార్థి బి.వి.రామలింగేశ్వరరావు, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ విశ్రాంతి అధికారి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చెరుకు రామ మూర్తి, డేటా సాఫ్ట్ డైరక్టర్ ఎమ్.ఎస్.దుర్గాప్రసాద్ హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

గ్రీన్ వేలీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ ఉమారాజ్ మాట్లాడుతూ యువత తమలోని శక్తి, యుక్తులను క్రమశిక్షణతో తీర్చిదిద్దుకోవాలని, ఎల్లప్పుడూ ఆశావహదృక్పధంతో ఉండాలని లేని పక్షంలో వత్తిడికి లోను కావాలసి వస్తుందన్నారు. బి.వి.రామలింగేశ్వరరావు మాట్లాడుతూ శారీరకంగా,మానసికంగా దృడంగా ఉండేవారిలో ఏకాగ్రత సాధ్యపడుతుందన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో జీవితంలో ఎదగడానికి అన్ని విధాలుగా సహకరించే అధ్యాపక బృందం ఉందన్నారు. చెరుకు రామమూర్తి మాట్లాడుతూ సమయం విలువ తెలిసి లక్ష్యసాధనపై దృష్ఠినిలిపే వారిని విజయం వరిస్తుందన్నారు. ఎమ్.ఎస్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేవారి వెన్నంట విజయాలు వస్తాయన్నారు.

**తేది: 30-06-2018,**
**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి